రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి : కాజా గ్రామంలో పుల్లయ్య నగర్ వద్ద సుమారు 15 మీటర్ల పొడవుతో, 5 మీటర్ల వెడల్పుతో సుమారు రూ.20 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే ఆర్కే, వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి, కార్పొరేషన్ కమిషనర్, కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే ఆర్కే కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచనలు చేశారు. కాజా, పుల్లయ్య నగర్ వాసులు ఎంతోకాలంగా సరైన రోడ్లు, డ్రైనేజీలు లేక పుల్లయ్య నగర్‌లో ప్రజలు ఎంతగానో ఇబ్బందిపడ్డామని ఎమ్మెల్యే ఆర్కే రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు తమ సమస్యలను వారితో చెప్పుకోగా ఎమ్మెల్యే వెంటనే కాజా పుల్లయ్య నగర్‌లో అన్ని రోడ్లు నిర్మించడం, త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు.

యూపీహెచ్‌సీకి కుర్చీల వితరణ

విశాలాంధ్ర-మంగళగిరి : లక్ష్మీనరసింహస్వామి కాలనీ లోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు స్థానిక గంగా భగీరథ సగర సంఘం ప్రధాన కార్యదర్శి జుత్తూ ఏడుకొండలు ఆధ్వర్యంలో స్వర్గీయ కలవకొల్లు శ్రీనివాసరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో శుక్రవారం 25 కుర్చీలు అందజేశారు. ముఖ్యఅతిథిగా వైసీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరావు హాజరై హెల్త్ సెంటర్ సిబ్బందికి కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగా భగీరథ సగర సంఘం అధ్యక్షులు పందెటి సాంబశివరావు, నాయకులు కలవకొల్లు కోటేశ్వరరావు, గోపి బాబు, దుంపల సోములు, తాడిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్ ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి : నగరంలో సుమారు 18 మెగా వాట్ల సోలార్ పవర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆర్కే సూచనలు చేశారు. ఎంటీఎంసీ పరిధి కాజ, ఆత్మకూరు చెరువులలో ఫ్లోటింగ్ సోలార్ ప్లేట్స్ ఏర్పాటుకు వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి, నగరపాలక సంస్థ కమిషనర్ శారదాదేవి, ఎన్ఆర్ఈడీ సీఏపీ అధికారులతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. మంగళగిరి నగరపాలక సంస్థ పరిధిలో సోలార్ పవర్ ఏర్పాటు అవసరం ఉందని ఎమ్మెల్యే ఆర్కే తెలిపారు.

కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని తెలగపాలెంకు చెందిన కలకొండ శ్రీరాములు గతవారం తాపీ పనిచేస్తూ అపార్ట్‌మెంట్ పైనుంచి ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. గురువారం పొన్నూరు కార్మిక శాఖ అధికారిణి సాయి జ్యోతి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా కల్పించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పల్నాడు ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఏపీ స్టేట్ లెవెల్ సీనియర్ ఉమెన్స్ ఇంటర్ డిస్ట్రిక్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ రెండు రోజులుగా జరుగుతున్న మ్యాచ్‌లో అనంతపురం జిల్లా, సత్య సాయి జిల్లా ఫైనల్ చేరుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, గుంటూరు జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ మ్యాచ్‌లో అనంతపురం జిల్లా 9-0 స్కోర్‌తో సత్య సాయి జిల్లా మీద విజయం సాధించిందని తెలిపారు. ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, పల్నాడు జిల్లా ఫుట్బాల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, ఏఎన్‌యూ వైస్ ఛాన్సలర్ రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ దర్శనానికి అమరావతి రైతులు

విశాలాంధ్ర-తుళ్లూరు : వెలగపూడి నుంచి శుక్రవారం అమరావతి రైతులు దుర్గమ్మకు మొక్కులు తీర్చుకునేందుకు కాలినడకన బయలుదేరారు. చంద్రబాబును అక్రమ కేసుల్లో రాజమండ్రి జైల్లో ఉంచారని చెప్పారు. ఆయన ఆరోగ్యంగా విడుదల కావాలని కోరుకున్నామని.. బాబు బెయిల్‌పై బయటికి రావడంతో దుర్గమ్మకు మొక్కులు తీర్చుకునేందుకు వెళ్తున్నట్లు చెప్పారు.

రాజధాని ప్రాంతంలో చోరీలు

విశాలాంధ్ర-తుళ్లూరు : అమరావతి రాజధాని ప్రాం తంలో గుర్తు తెలియని వ్యక్తులు భారీ పైపులను కత్తిరించి దొంగలించుకుని వెళ్లిన ఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. వివరాల ప్రకారం రాజధాని ప్రాంతంలో ఇనుప నీటి పైపులను భూమిలో ఏర్పాటు చేయ దానికి రాయపూడి నుంచి దొండపాడు వరకు సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన ఉంచారు. ఐతే గుర్తుతెలియని వ్యక్తులు వాటిని మిషన్ల ద్వారా కత్తిరించుకువెళ్లారు. దీనిపై ఇంతవరకు పోలీస్ స్టేషన్లో ఎటువంటి ఫిర్యాదు చేయలేదు.

దివ్యాంగుల హక్కుల సాధికారిక అధ్యక్షునిగా వీరారావు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక సీపీఐ కార్యాలయంలో దివ్యాంగుల హక్కుల సాధికారిక అధ్యక్షునిగా పూర్ణ వీరారావు, కార్యదర్శిగా ముసుగు ఏసోబును కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణ వీరారావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం కమిటీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎస్.వీరాంజనేయులు, మండల కార్యదర్శి అంకమ్మరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

విశాలాంధ్ర-పొన్నూరు : మండల సమైక్య ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం 'విజన్ బిల్డింగ్'పై 3వ రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. రిసోర్స్ పర్సన్ మూకిరి సుబ్బారావు మాట్లాడుతూ మహిళా సమైక్య సంఘాలు బలోపేతానికి కుటుంబ ప్రణాళిక, వ్యక్తిగత ఆదాయం, గ్రామ సంఘాల ప్రణాళికలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. గ్రామైక్య సంఘాల ఆర్థిక పరిపుష్టికి శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందని ఏపీఎం గోపి అన్నారు.

విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

గోడపత్రికల ఆవిష్కరణలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఈ నెల 8న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతిపాడు నియోజకవర్గంలో ఉన్న సీపీఐ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య మాట్లాడుతూ విద్యార్థి, యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో, వామపక్ష ఎమ్మెల్యేల, ఎంపీల పదవి త్యాగంతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం 8వ తేది నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా అన్ని విద్యార్థి, యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు 8న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా, నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నిటిపై నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రంలోని బీజేపీ నేతలు మోదీని ఎందుకు అడగడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పెద్దలు నిద్ర నటిస్తున్నారని, రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. కేసుల భయంతో మోదీ ముందు మోకరిల్లుతున్నారని రాష్ట్ర విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకుడు భరత్‌చంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో పురోగతి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 8 వరకు జిల్లాలో అన్ని మండలాలు, నియోజకవర్గ కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు, పత్రిక సమావేశాలు, సదస్సులు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్‌కు ప్రతిఒక్కరూ మద్దతు తెలిపి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శశి, వెంకట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఏటీఎంల ద్వారా రైతు సేవలు మరింత సులభతరం: మంత్రి కాకాని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నగదు రహిత చెల్లింపులతో రైతులకు ఆర్థిక లావాదేవీలు మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని సహకార బ్యాంకుల్లో మైక్రో ఏటీఎం సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.6045 కోట్ల టర్నోవర్‌తో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచిన జీడీసీసీ బ్యాంకును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రానున్న కాలంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకోవాలన్న అభిలాషను ఆయన వ్యక్తం చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోకి వచ్చే అన్ని సంఘాల్లో మైక్రో ఏటీఎం వ్యవస్థకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంఛనంగా శ్రీకారం చుట్టారు. శుక్రవారం బ్రాడీపేటలోని జీడీసీసీ బ్యాంకు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా తొలి దశ కింద నాబార్డ్, ఆప్కాబ్ సంయుక్త సహకారంతో ప్రయోగాత్మకంగా 65 మైక్రో ఏటీఎం సెంటర్లను మంత్రి ప్రారంభించారు. మిగిలిన సంఘాల్లో దశలవారీగా ఏర్పాటు చేసారని బ్యాంకు సీఈఓ కృష్ణవేణి వివరించారు. అధ్యక్షత వహించిన జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు(లాలుపురం రాము) మాట్లాడుతూ తాను బ్యాంకు ఛైర్మన్ అయ్యే నాటికి రూ.1800 కోట్లుగా ఉన్న బ్యాంకు టర్నోవర్‌ను గడిచిన ఐదేళ్ళ అతి స్వల్ప కాలంలోనే రూ.6045 కోట్లకు విస్తరించినట్లు తెలిపారు. బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది సహకారంతో పాటు ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని ప్రభుత్వ ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైనట్లు తెలిపారు. ఈ సేవలను మరింత సులభతరం, సురక్షితం చేసేందుకే మైక్రో ఏటీఎం వ్యవస్థకు బీజం వేసినట్లు ఆయన పేర్కొన్నారు. బ్యాంకు సీఈఓ కృష్ణవేణి మాట్లాడుతూ ఇప్పటికే గ్రామీణ రైతాంగానికి విశిష్ట సేవలు అందజేస్తున్న తమ బ్యాంకు ఇకపై డిజిటల్ బ్యాంకింగ్‌లో కూడా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. సహకార సమైక్య పేరున అక్టోబర్ 30 నుంచి జనవరి 30వ తేదీ వరకు 50వేల కొత్త ఖాతాల ఏర్పాటే లక్ష్యంగా స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, ఎమ్మెల్యే మద్దాలి గిరి, రాష్ట్ర సహకార, మార్కెటింగ్ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్‌రెడ్డి, డైరెక్టర్లు రామయ్య, హరిబాబు, ఏడుకొండలు, గోవింద నాయక్, శివ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని నవ్వులపాలు చేసిన జగన్ : డాక్టర్ నిమ్మల

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: చేతగాని, అసమర్ధ పాలనతో సీఎం జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాలా నవ్వులపాలు చేశారని టీడీపీ బీసీ సీనియర్ నాయకులు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక గుజ్జనగుండ్లలోని తన కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొరుగు రాష్ట్రం తెలంగాణ ఎన్నికల ప్రచారంలో రాష్ట్రం వెనుకబాటుతనం, రోడ్ల దుస్థితి చర్చకు వస్తున్న పరిస్థితులు జగన్‌కు కనీసం సిగ్గుగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో దిక్కుతోచని స్థితిలో నిలిచిన రాష్ట్రాన్ని చంద్రబాబు 5 ఏళ్ల పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని నెంబర్-1గా నిలపాలని నిరంతరం శ్రమించారని అన్నారు. సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లుగా నవ్యాంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారని అప్పుడు పక్క రాష్ట్ర పరిస్థితి ఏమిటి ఇప్పుడు పక్క రాష్ట్ర పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. నాడు పరిశ్రమల, సరళతర పెట్టుబడులు, గృహ నిర్మాణం, ప్రాజెక్టులు సహా అన్నింటా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపారని పేర్కొన్నారు. అలాంటి రాష్ట్రాన్ని ఇప్పుడు అవినీతి, అరాచకాలకు కేరాఫ్ అడ్రస్, వెనుకబాటుతనానికి చిహ్నంగా జగన్ ఎన్నో దశాబ్దాలు వెనక్కు నెట్టడం చూస్తుంటే కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రం వాళ్ళు బహిరంగంగా ఎగతాళి చేస్తుంటే ఏమి పట్టనట్టు ఉండటం సరికాదని అన్నారు.

రాజసుందర బాబు కృషిని ప్రభుత్వం గుర్తించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అంబేద్కర్ విగ్రహ సాధనలో సామాజిక వేత్త, డాక్టర్ గొల్లమూడి రాజసుందర బాబు సేవలను, పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తిం చాలని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తిప్పబతిన గోవింద్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు నుంచి పలు దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. గోవింద్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై నిరంతరం పోరాటం చేస్తూ ఎస్సీ, ఎస్టీలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రాజ సుందర బాబు 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను తీసుకు వచ్చి అనేక పోరాటాలు చేసిన ఫలితంగా 2016 మార్చిలో అసెంబ్లీలో అప్పటి ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కార్యరూపంలోకి తీసుకువచ్చి విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో డేవిడ్ విలియమ్స్, ఇద్వా సంఘం అధ్యక్షులు బేతపూడి భారతి, పలు దళిత, ప్రజాసంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోలేని వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-పొన్నూరు : 25వ వార్డులోని ముస్లిం షాదీ ఖానా అభివృద్ధికి నోచుకోలేదని పొన్నూరు టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం మైనారిటీ నాయకులతో కలిసి షాదీఖానా శిలాఫలకం సందర్శించారు. షాదీ ఖానాను నిర్మాణం పూర్తి చేస్తామన్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య తన ఐదేళ్ల పదవీకాలం పూర్తి కావస్తున్నప్పటికీ నిర్మాణంలో ఒక్క ఇటుకురాయి కూడా వేయకపోవడం అన్యాయమని దుయ్యబట్టారు.

క్షేత్రస్థాయిలో అర్జీలు పరిష్కరించాలి

విశాలాంధ్ర, తెనాలి : కొత్తపేటలోని శ్రీరామకృష్ణ కవి కళాక్షేత్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం జరిగింది. గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ అర్జీలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని చెప్పారు. సాగునీరు, జిల్లాపరిషత్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ రైతుభరోసా కేంద్రం వ్యవసాయ రెవెన్యూ మహిళా శిశు సంక్షేమ విద్య హౌసింగ్ తదితర విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులందాయని అధికారులు సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. పెండింగ్ అర్జీలను సమీక్షిస్తూ సమస్యలను పరిష్కరించని అధికారులపై కలెక్టర్ సీరియస్‌గా హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి, సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, జిల్లా, అధికారులు, ఫిర్యాదిదారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి

విశాలాంధ్ర, తెనాలి : నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆరి గైడ్‌లైన్స్ ప్రకారం తెనాలి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల అమ్మకాన్ని పూర్తిగా నిలిపివేయాలని, ప్రజలు కూడా వీటి వాడకాన్ని ఆపి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ యం.జశ్వంతరావు కోరారు. ప్రజలు కూరగాయల మార్కెట్‌కు వచ్చేటప్పుడు గుడ్డసంచులను తీసుకురావడం అలవాటు చేసుకోవాలని అన్నారు. చికెన్, మటన్ షాపులకు స్టీల్ బాక్సులను తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో ఆకురాతి రామచంద్రరావు, గుమ్మడి ప్రసాద్, జి.నాగేశ్వరరావు, కె.సురేష్, పి.శాంత కుమారి, నగరదీపికలు, భారతి, మాధవి పాల్గొన్నారు.

ఓటు హక్కుతోనే జగణాసుర పాలన అంతం

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న జగణాసురిడి పాలన అంతం చేయాలంటే ఓటు హక్కు ఒక్కటే వజ్రాయుధమని నగర జన సేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. కొత్తగా విడుదలైన గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాపై పార్టీ నగర కమిటీ, డివిజన్ అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అసమర్ధ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారన్నారు. వైసీపీ అరాచక పాలన ఎప్పుడు అంతం చేద్దామా అన్న కసితో ప్రజలున్నారన్న నిఘా వర్గాలు అందించిన సమాచారంతో వైసీపీ నేతలు ఓటమి భయంతో ఎన్నికల్లో దాష్టీకాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఓట్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్నారన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రజల్ని చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. ఓట్ల జాబితాలో తమ ఓటు ఉందో లేదో ప్రజలందరూ ఒక్కసారి సరిచూసుకోవాలన్నారు. మీ ఓటు మీ ప్రాంతంలోనే ఉందా లేక వేరే ప్రదేశంలో ఉందా అని పరిశీలించుకోవాలన్నారు. కొత్తగా నమోదు చేసుకున్న వారి ఓట్లు జాబితాలో కనిపించటం లేదన్న సమాచారం వస్తుందన్నారు. ఓటు నమోదులోనూ, మార్పులు, చేర్పులోనూ వైసీపీ అక్రమాలకు పాల్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఓట్ల జాబితాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నాగేంద్ర సింగ్, మహంకాళి శ్రీను, ఆషా, సుజాత, పులిగడ్డ గోపి, బందెల నవీన్ పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత పాలకులకు భిన్నంగా కేవలం పేదల కోసమే జగనన్న పాలన సాగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు క్లస్టర్-4 అధ్యక్షుడు, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ అన్నారు. రాష్ట్రంలో సామాజిక సాధికారత సాధ్యమైందని వారు అభిప్రాయపడ్డారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతూ శనివారం గుంటూరు చేరుకుంటున్న సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం బత్తుల దేవానంద్ అధ్యక్షతన వైసీపీ క్లస్టర్-3 ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం వెళ్తోందనీ..ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు.గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే వాడుకున్నారని, కానీ బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే అని వారు కొనియాడారు. సమావేశంలో జేసీఎస్ ఇన్‌ఛార్జ్ ఇన్నారెడ్డి, పార్టీ నేతలు గౌరీపతి శర్మ, జక్కా శ్రీనివాస్, గులేచా, ఆంజనేయులు, శ్రీనివాస్, గిరి రాము తదితరులు పాల్గొన్నారు.

కర్బన్ వ్యర్థాల నిర్వహణలో ప్రణాళికాబద్ధంగా చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కర్బన వ్యర్థాల నిర్వహణలో నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుందని, ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, వ్యర్థాల సేకరణకు ఈ-ఆటోలను అందుబాటులోకి తెచ్చామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ది ఇంటర్నేషనల్ వియన్నా ఎనర్జీ అండ్ క్లైమేట్ ఫోరం కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆస్ట్రియా రాజధాని వియన్నాలో శుక్రవారం జరిగిన సొల్యూషన్ సెషన్‌లో పాల్గొన్న నగర కమిషనర్ గుంటూరు నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణలో తీసుకున్న ఆధునిక విధానాలను వివరించారు. సంస్థ వ్యర్థాల నిర్వహణలో తీసుకున్న వినూత్న విధానాలకు జాతీయ స్థాయిలో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో వచ్చిన గుర్తింపును వివరించారు. అనంతరం వియన్నాలోని బయో ఎనర్జీ ప్లాంట్‌ని సందర్శించి ప్లాంట్ నిర్వహణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మహారాజశ్రీ శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి దివ్యసముఖమునకు

OS 88/2023

Between

బందారు సీతామహాలక్ష్మి ....వాది

And

1.లెంకా మురళీకృష్ణ S/o లేటు కృష్ణ
2.లెంకా మూర్తి S/o లేటు కృష్ణ
శారదానగర్ ఆర్‌టీసీ కాంప్లెక్స్ దరి
కొత్తవలస గ్రామం & మండలం
విజయనగరం జిల్లా
3.లెంకా రామకృష్ణ S/o లేటు కృష్ణ
కానిస్టేబుల్, కోసూరు పోలీస్ స్టేషన్
కోసూరు గ్రామం
గుంటూరు జిల్లా... ప్రతివాదులు

ఇందలివాది ప్రాంసరీ నోటును బట్టి మీపై నంబరు గల దావాను దాఖలు చేయుగా సదరు దావాలో మీకు చాలా దఫాలుగా సమనులు పంపించినప్పటికీ మీరు బుద్ధి పూర్వకంగా, పుచ్చుకోకుండా తప్పించుకుంటాయున్నారు. గాన మీరు హాజరగుటకు గాను తే.14-11-2023 దికి వాయిదా వేసిరి. గాన సదరు వాయిదానాడు పగలు గం॥10.30 ని॥లకు పై కోర్టుకి మీరు హాజరై మీకుగల ఆక్షేపణలు తెలియ పరచుకోవలెను. అలాగున మీరు హాజరు కానిచో మీ పరోక్షమందు వాజ్యం తీర్మానించపడమగును.

శృంగవరపుకోట
తే.01.11.2023

నానిగిరి తులసీవివేకానంద్‌దాస్
వాది తరఫు అడ్వకేట్

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

9న ప్రారంభం కానున్న తెలుగు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక చైతన్య ప్రపంచ యాత్ర

విశాలాంధ్ర-గుంటూరు : ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా), 100 దేశాల తెలుగు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేది నుంచి రెండు సంవత్సరాల పాటు 'వందే విశ్వమాతరం' పేరుతో నిర్వహించనున్న సాహిత్య, సాంస్కృతిక, సామాజిక చైతన్య, శాంతి, సద్భావన, ప్రపంచ యాత్ర మహా అక్షర యజ్ఞం బోట్స్ వాన దేశంలో ప్రారంభమవుతుందని నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏవీకే సుజాత తెలిపారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ నవ్యాంధ్ర రచయితల సంఘం కార్యాలయంలో తానా వెలువరించిన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన అనంతరం జిల్లా అధ్యక్షురాలు వేదాల విజయలక్ష్మి మాట్లాడుతూ తానా అధ్యక్షులు తోటకూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు వెలుగుల సాహిత్య పరిమళాలు వెదజల్లుతూ విశ్వశాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం, పర్యావరణ పరిరక్షణ, మానవీయ విలువలు వంటి బృహత్ లక్ష్యాలతో ఈ మహా యజ్ఞం ప్రారంభిస్తారని చెప్పారు. 2023 నవంబర్ 9 నుంచి 2025 నవంబర్ 8వ తేదీ వరకు రెండు సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా ఈ యాత్ర జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నరసం సభ్యులు ఆర్.హైమావతి, వి.హరిణి కృష్ణ, ఆర్.నాగవైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీఓ ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏ పెంపు

విశాలాంధ్ర-మంగళగిరి : నగరపాలక సంస్థ పరిధిలో పనిచేసే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే 16 శాతం హెచ్‌ఆర్‌ఏను మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఉద్యోగులకు కూడా వర్తించే విధంగా ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మంగళగిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు కె.శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థగా 2020లో ఏర్పడిన నాటి నుంచి 12 శాతం హెచ్‌ఆర్‌ఏను 16 శాతం పెంచాలని వివిధ రూపాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు చొరవతో తమ సమస్య పరిష్కారమైందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో 4000 నుంచి 4500 మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీవో వల్ల లబ్ది చేకూరుతుందన్నారు. తమ సమస్యపై స్పందించి జీవో విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు, సహకరించిన జిల్లా, రాష్ట్ర ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మంగళగిరి తాలూకా యూనిట్ కార్యదర్శి డి.బాల నాగేశ్వరరావు, సహాయ అధ్యక్షులు ఆళ్ళ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గజ్జలకొండ నాగబ్రహ్మం, ఎన్.సాగర్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు

విశాలాంధ్ర, తెనాలి : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెనాలి మున్సిపల్ కమీషనర్ యం.జశ్వంతరావు అన్నారు. స్థానిక సుల్తానాబాద్ ఆర్ సిఎం ఎలిమెంటరీ పాఠశాల ఆవరణ యందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. జనరల్ ఓపి 49 మంది, ఆర్థోపెడిక్ ఓపి 25 మంది, జనరల్ మెడిసిన్ ఓపి 34 మంది అప్తమాలజి ఓపి 49 మందిని పరీక్షించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల, వైద్యాధికారులు డాక్టర్ డి.కిషోర్ కుమార్, డాక్టర్ దేవికావాణి, డాక్టర్ షారోన్ రంజిత్, డాక్టర్ యదునందన్, ఏసిపి సుధాకర్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ జంగంశ్యామ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏ.రామచంద్రరావు, హెల్త్ విజిటర్ పుష్పలత, విజయకుమారి, పల్లికొండ రవికుమార్, ఆషాకార్యకర్త లీలావతిబాయ్, సుజాత బాయ్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్రకు స్పందన కరువు

విశాలాంధ్ర-గుంటూరు : సామాజిక సాధికార యాత్రకు జనంలో వీసమెత్తు స్పందన కూడా లేదని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆరోపించారు. శుక్రవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏం చేశారని బస్సు యాత్రలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఒక కమెడియన్‌లా నియోజకవర్గ అభివృద్ధిపై ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కుంటి సాకులతో కాలం గడిపారన్నారు. ఎన్నికల సమయం వచ్చే సరికి ప్రజలను మభ్యపెట్టేందుకు కొత్త యాత్రలు తెర మీదకు తీసుకువచ్చారని విమర్శించారు. వైసీపీ నిర్వహించే ప్రతి సమావేశానికి నాయకులు బెదిరించి మరీ తరలించుకొచ్చిన డ్వాక్రా మహిళలు, పథకాల లబ్ధిదారులు నేతల ప్రసంగాలు మొదలెట్టగానే పరారవుతున్నారని ఎద్దేవాచేశారు. కొందరు స్థానిక సమస్యలపై నిలదీస్తున్న నాయకుల్లో ఎలాంటి స్పందన లేదని అన్నారు.

CHANGE OF NAME

I GUNTURU NARAYANA DURGA S/o. Guntur Koteswara Rao (Old Name) D.No. 65-17-1640, Mugdom nagar 1st Line, Suddapallidonka, Old Guntur, Guntur District-522001. A.P. My Name has been Changed to Guntur Narayana Durga (New Name) Hence forth be called Known as GUNTUR NARAYANA DURGA.

పాస్‌పోర్ట్ పోయినది

గుండెబోయిన శివలింగం, తండ్రి గన్ సైదులు అను నేను గుంటూరు జిల్లా (ప్రస్తుతం పల్నాడు జిల్లా), మాచర్ల మండలం, కొత్తపల్లి గ్రామ నివాసినై యున్నాను. అయితే నాకు సంబంధించిన పాస్‌పోర్ట్ (నెం : V0505012), గత నెల అక్టోబర్ 30న, మాచర్ల నుండి బైక్‌పై కొత్తపల్లి గ్రామానికి వస్తుండగా కనిపించకుండా పోయినది. ఎంత వెతికిననూ కనబడటం లేదు. నాకు సంబంధించిన పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల సెల్ : 9381077027 నెంబర్ కు తెలియజేయగలరు.

CRANE INFRASTRUCTURE LTD.,
CIN No : L45209AP2008PLCO59135
D.No 25-18-54, Opp: Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, Guntur -522004. ✆ 0863-2223311 e-mail ID : craneinfrastructureltd@gmail.com

Notice to the Shareholders

Please note that pursuant to the SEBI Master Circular No. SEBI/HO/OIAE/OIAE_IAD-1/P/CIR/2023/145 dated July 31, 2023, (updated as on August 4, 2023) the new SMART ODR Portal i.e. https://smartodr.in/login (Securities Market Approach for Resolution Through ODR Portal) is now live.
Investors and Listed Companies/Specified Intermediaries/Regulated entities under the ambit of ODR. Terms and Conditions for usage of Online Dispute Resolution Portal (ODR Portal) and aforesaid circular is available on website of the Company https://craneinfrastructure.com
This is for your information.
For Crane Infrastructure Limited
(CS Nehal Vyas)
Company Secretary & Compliance Officer (ACS No:-A53357)
Place : Guntur
Date : 03-11-2023

VIRAT CRANE INDUSTRIES LTD.,
CIN No : L74999AP1992PLC014392
D.No 25-18-54, Opp: Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, Guntur -522004. ✆ 0863-2223311 e-mail ID : viratcraneindustriesltd@gmail.com

Notice to the Shareholders

Please note that pursuant to the SEBI Master Circular No. SEBI/HO/OIAE/OIAE_IAD-1/P/CIR/2023/145 dated July 31, 2023, (updated as on August 4, 2023) the new SMART ODR Portal i.e. https://smartodr.in/login (Securities Market Approach for Resolution Through ODR Portal) is now live.
Investors and Listed Companies/Specified Intermediaries/Regulated entities under the ambit of ODR. Terms and Conditions for usage of Online Dispute Resolution Portal (ODR Portal) and aforesaid circular is available on website of the Company https://viratcraneindustries.com
This is for your information.
For Virat Crane Industries Limited,
(CS Adi Venkata Rama.R)
Company Secretary & Compliance Officer, ACS No:-A46744
Place : Guntur
Date : 03-11-2023

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

రుచికరమైన ఆహారం వడ్డించాలి

విశాలాంధ్ర-దుర్గి : రుచికరమైన ఆహారం తయారు చేసి విద్యార్థులకు వడ్డించాలని జిల్లా నవోదయ నోడల్ ఆఫీసర్, మండల స్పెషలాఫీసర్. కె.సంజీవరావు చెప్పారు. శుక్రవారం ఆయన తహశీల్దార్ జి.రమేష్ కుమార్, ఎంపీడీఓ కె.సమతావాణితో కలిసి మండల కేంద్రమైన దుర్గిలోని సాయి తేజ ప్రైవేట్ పాఠశాల, కస్తూరిభా గిరిజన బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా భోజనం తిని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. తొలుత వంటశాల, త్రాగు నీరు, స్నానాలకు వాడుకునే నీటిని పరిశీలించారు.

మధ్యాహ్న భోజనం సంతృప్తికరం

విశాలాంధ్ర-దుర్గి : అడిగొప్పల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి సంతృప్తి చెందారు. ఎండీఎం రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన 10వ తరగతి విద్యార్థులతో మమైకమై మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఎండీఎం ఏజన్సీ సభ్యులు ఉన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

విశాలాంధ్ర-అమరావతి : లేమల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ మేకల చెంచు కుమారుడు మేకల యేసురత్నం మూడవ వర్ధంతి సందర్భంగా అన్నదానం, పేదలకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు పాల్గొని వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యా సాఫల్య సర్వే

విశాలాంధ్ర - నకరికల్లు : మండలంలో శుక్రవారం రాష్ట్ర విద్యా సాఫల్య సర్వే (ఎస్ఇఏఎస్) పై విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు మండలంలోని వివిధ పాఠశాలల నుండి 3,6,9 తరగతులకు చెందిన 1020 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి ఎం.ఎల్.ఎన్.ప్రసాద్ తెలిపారు. ఈ పరీక్ష ముఖ్య లక్ష్యాలు విద్యా వ్యవస్థలో బలాలు, బలహీనతలు గుర్తించడం, గుణాత్మక విద్యను అందించే ప్రక్రియలో అందరూ జోక్యం చేసుకోవడం ఉపాధ్యాయుల వృత్తిపరమైన ఎదుగుదలకు తోడ్పాటును అందించడం వంటివి గుర్తిస్తామన్నారు. పరీక్షల్లో మండల కోఆర్డినేటర్ బత్తిని మల్లికార్జునరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారీ అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సేవా సంఘ భవన ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు అవ్వారు కోటేశ్వరరావు 68వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కోటేశ్వరరావు గత 10 సంవత్సరాల నుండి సేవా సంఘ సభ్యుడిగా ఉంటూ సేవా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలబడి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించుచున్న సేవా కార్యక్రమాలలో ముందుండి నడిపిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘ సభ్యులు సుబ్బయ్య శర్మ, అప్పరాజు రామలింగేశ్వర రావు , శేషయ్య, బిపిఎస్ సుందర రావు, పుట్టం రాజు నారాయణరావు, ఎం వి. శర్మ, సిహెచ్ సుబ్బారావు, ఆది రాములు, దీక్షితులు, కృష్ణమూర్తి, రాఘవయ్య, రాము, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనం దుర్వినియోగం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురు గత కొంతకాలం క్రితం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించిన మున్సిపల్ అధికారులు నిర్మాణం పూర్తి చేసుకున్నా ప్రజలకు అందుబాటులోకి తేవడానికి అలసత్వం వహించడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిపోయాయి. లక్షలు వెచ్చించి ఇటువంటి టాయిలెట్లు నిర్మించడం, వదిలేయటం లేదా పడగొట్టడం మున్సిపల్ శాఖలో పరిపాటిగా మారాయి. ఇటీవల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్నటువంటి టాయిలెట్లు పడగొట్టేందుకు మున్సిపల్ తీర్మానంలో ప్రవేశపెట్టడం అందరికీ విధితమే. ఇలా లక్షల రూపాయలు వెచ్చించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటం ఎంతవరకు సమంజసమని ప్రజలు విమర్శిస్తున్నారు.

ఓటర్ల జాబితాలో సవరణలు జాగ్రత్తగా చేపట్టాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : ఓటర్ల జాబితాలో సవరణలు జాగ్రత్తగా చేపట్టాలని ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఓటర్ల జాబితాలో సవరణలపై బీఎల్ఓలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చనిపోయిన వారిని గుర్తించి వారి ఇళ్ళకు వెళ్ళి కుటుంబ సభ్యుల సహకారంతో తొలగించాలని అన్నారు. అదేవిధంగా ఓటర్ల జాబితాలో పేర్లు సవరణలు, అడ్రస్ మార్పులపై ధరఖాస్తులను స్వీకరించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. అవతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఓటర్ల జాబితాలో సవరణలపై బీఎల్ఓలతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.అంకారావు, డిప్యూటీ తహశీల్దార్ బాల, ఆర్ఐ సుబ్బారావు, సీనియర్ అసిస్టెంట్ మాదిరాజు చంద్రశేఖర్, వీఆర్ఓలు, గ్రామ కార్యదర్శులు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు సహాయం

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలోని 11 మందికి టిఫిన్, తోపుడు బండ్లు, సెలూన్ చైర్‌లు, ఇస్త్రీ బండి, వెల్డింగ్ మెషిన్‌లను పంపిణీ చేశారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద స్థానిక నాయకులు బండ్లను, వెల్డింగ్ మెషిన్, బార్బర్ చైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి సభ్యులు ఊట్ల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా మహాసభ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఈ నెల 11న జరిగే ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు, సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో శుక్రవారం హమాలీల ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేసి ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ దేశ వాణిజ్య రాజధాని ముంబై నగరంలో 1920 అక్టోబర్ 31న పురుడు పోసుకుందన్నారు. రోజుకు 13 నుంచి 14 గంటలు పనిచేయించుకుంటూ అరకోర వేతనాలు ఇస్తూ నాటి పాలకులు, యజమానులు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకునేవారని, హక్కుల గురించి అడిగే స్థితి లేదన్నారు. ఈ దయనీయ పరిస్థితుల్లో ఏఐటీయూసీ కార్మికులకు అండగా ఆవిర్భవించిందని, నాటి నుంచి నేటి వరకు కార్మికులకు అండగా ఉంటూ 8 గంటల పనిదినాలు కోసం పోరాటాలు చేసి విజయం సాధించిందని చెప్పారు. కార్మికులకు కనీస వేతనం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందని ఇటువంటి కార్మిక సంఘం ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ ఈ నెల 11వ తేదీన నరసరావుపేటలో జరుగుతున్న సందర్భంగా పెదకూరపాడు నియోజవర్గం నుంచి కార్మికులు వేలాదిగా తరలిరావాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి టి.ప్రసాదు, శేఖర్, సుధాకర్, సాంబశివరావు, చిన్ని, రాజారత్నం, కోటి, మల్లీశ్వరి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కరువు తాండవం కనిపించడం లేదా?: కాంగ్రెస్

విశాలాంధ్ర-నాదెండ్ల : రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తుంటే చోద్యం చూస్తున్నారా ముఖ్యమంత్రి సారూ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.రాధాకృష్ణ సూటిగా ప్రశ్నించారు. నాదెండ్ల మండలంలోని ఎండుగుంపాలెం, కోమటినేని వారి పాలెం పంట పొలాలను పరిశీలించి రైతులు, వ్యవసాయ కూలీలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు నీటి పారుదల ప్రాజెక్టులు కూడా జలకళను కోల్పోయిన పరిస్థితుల్లో రైతులు వేసిన పంటలు ఎండిపోయి అపార నష్టం వాటిల్లింది, రాష్ట్రవ్యాప్తంగా కరవు తాండవిస్తూ 400పైగా మండలాల్లో పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది.. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 103 మండలాల్లోనే కరవు అని ప్రకటించి చేతులు దులిపేసుకుందని మండిపడ్డారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు పెడుతుంటే ఒక్క మండలాన్ని కూడా కరవు మండలంగా ప్రకటించకపోవడం శోచనీయమని, సాక్షాత్తు సీఎం సొంత జిల్లా కడపలోనూ అదే పరిస్థితి నెలకొందని అన్నారు. కరవు కోరల్లో చిక్కుకున్న రైతుల్ని ఆదుకోవడానికి మనసురాని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, రాష్ట్రంలో అసలు కరవే లేదన్నట్లు వ్యవహరించడం అత్యంత దుర్మార్గంగా ఉందని అన్నారు. మాది రైతు ప్రభుత్వం అని బీరాలు పలికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వారి మంత్రులు, రైతులకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నమ్మి అధికారాన్ని కట్టబెడితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మొండిచేయి చూపిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దార్ల రాజు, కారుచోల స్వప్న కుమార్, చిలకా నాగరాజు, కుమ్మర శ్రీహరి, కుంభ హరీష్, బొంతా మురళి, దావల మరియదాసు, తలారి వీరాస్వామి, పాలెపోగు డేనియల్, ఎర్రసాని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజల్ని మోసం చేస్తున్న ఎమ్మెల్యే: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావటం చేతగాని అసమర్థ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రజలను మోసం చేసే పనిలో ఉన్నాడని జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం ఆరో వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షులు అయుబ్ ఖాన్ అధ్యక్ష తన నిర్వహించారు. జీవీ ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అభివృద్ధి పనులకు నిధులు తీసుకురావటం చేతగాని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు వివాదాల్లో ఉన్న భూముల్లో శంకుస్థాపనలు చేస్తూ బాధితులు న్యాయం కోసం కోర్టుకు వెళితే ప్రతిపక్షాన్ని ఆపాదించి చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తిమ్మాయపాలెం సిసి రోడ్డు, కాలవ కట్టపై రోడ్లు, ఎస్ఎస్పి 22 ఎకరాల స్థలం మున్సిపాలిటీకి బదలాయింపు, పట్టణ శాశ్వత త్రాగునీటి పథకానికి 161 కోట్లు నిధులు మంజూరు, కొండపై ఘాట్ రోడ్డు నిర్మాణ శంకుస్థాపన, 11 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇలా వినుకొండ చుట్టూ జరిగిన జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ టిడిపి ప్రభుత్వంలో చేపట్టినవేనని అన్నారు. నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో ఏ పథకం నుండి అభివృద్ధి పనులు చేశారు ఎమ్మెల్యే ప్రజలకు వివరించాలని ఎద్దేవా చేశారు. వైసిపి మాఫియా రాజ్యంలో మీ భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు నాశనమైందని, సైకో ప్రభుత్వం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని ఇటువంటి పరిస్థితుల్లో వెలుగులు నింపడానికి బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా మీ దగ్గరకు రావటం జరిగిందని, మీ భాగస్వామ్యం సహకారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. పూర్ టూ రిచ్ పేరుతో పథకం తీసుకువచ్చి పేదోడ్ని ధనికుడ్ని చేయడమే టిడిపి సంకల్పమని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గంధం కోటేశ్వరరావు, టిడిపి నాయకులు షమిం ఖాన్, అడుసుమల్లి రామారావు, గంధం సుబ్బారావు, సీనియర్ నాయకులు పత్తి పూర్ణచంద్రరావు, పీవీ సురేష్ బాబు, పల్ల మీసాల దాసయ్య, సోదర జానీ బాషా, పెండెల శ్రీనివాస రావు,గట్టుపల్లి శ్రీను,ఆదిరాములి,మురళీ, అజీజ్,కళింగ శ్రీను,టిప్పిసెట్టి వెంకటేశ్వర, మోహన్ రావు, మల్లికార్జున రావు, జీ.యమ్ ఆర్, గుండా సుబ్రహ్మణ్యం, కుమార్, కారుపాటి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, కృష్ణ చారి, దస్తగిరి, మన్నెం ఆదిలక్ష్మి,బోట్ల గుంట లక్ష్మి, సుబ్బులు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పల్నాడును కరువు జిల్లాగా ప్రకటించాలి: సీపీఐ

విశాలాంధ్ర-మాచర్ల : ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా పల్నాడు జిల్లాను కరువు ప్రాంతంగా వెంటనే ప్రకటించాలని సీపీఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో వర్షాలు అంతంత మాత్రంగానే కురుస్తున్నాయన్నారు. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఉన్న లక్షలాది ఎకరాలు ఇప్పటివరకు ఖరీఫ్ సీజన్ పంటలు వేయలేదన్నారు. ఇప్పటికే పల్నాడు ప్రాంతంలోని వినుకొండ, మాచర్ల, గురజాల నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతాంగం కరువుతో కుట్టుమిట్లాడుతున్నారని, ఈ ఏడాది కాలం కలిసి రాకపోవడంతో మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారమే కనీసం ఆరుతడి పంటలకైనా నాగార్జునసాగర్, బుగ్గవాగు రిజర్వాయర్ ద్వారా నీటిని అందించి రైతులను ఆదుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పల్నాడు ప్రాంతంలో ఉద్యమం చేపట్టక తప్పదని, ఇప్పటికైనా కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ మహాసభ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ: ఈనెల 11న పల్నాడు జిల్లా ఎఐటియుసి ప్రథమ మహాసభ నర్సరావుపేట లోని ఎన్.జి.ఓ హోంలో జరుగుతుందని ఈ మహాసభకు వినుకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని శుక్రవారం ఎఐటియుసి వినుకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సివిల్ హమాలి వర్కర్స్ యూనియన్, ముఠావర్కర్, పండ్ల బండ్ల వర్కర్స్ యూనియన్ వాళ్లతో ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎఐటియుసి ప్రథమ మహాసభ ను కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, భార్గవ్ రెడ్డి, నరసింహారావు, రామయ్య, కోటేశ్వరరావు, అంజి, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్ ఏడీ నాగేశ్వరరావు సస్పెండ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ నాగేశ్వరావును సస్పెండ్ చేస్తూ ఏపీ పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలికంగా మెడికల్ కళాశాల ఏడిని నియమించాలని పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ కు ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన చెప్పారు. ఒక కేసు విషయంలో నాగేశ్వరరావు స్పందించకపోవడం.. వకాలాత్‌ను సరైన సమయంలో ప్రభుత్వ న్యాయవాది ద్వారా ఫైల్ చేయకపోవడంతో ఉన్నతాధికారులు ఏడిని సస్పెండ్ చేశారని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండటం వల్లే సీరియస్ తీసుకున్నారని సూపరింటెండెంట్ డాక్టర్. కిరణ్ కుమార్ తెలిపారు.

మండలంలో వర్షం... రైతుల హర్షం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు, పరస, బలుసుపాడులలో శుక్రవారం సాయంకాలం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతుల ముఖాల్లో ఆనందం కనబడింది. కొద్దిపాటి వర్షానికి పంట చేలు తడిచాయని రైతులు ఆనందం వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో కరువు కనలేని ప్రభుత్వం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు కరవు తీవ్ర స్థాయిలో ప్రభావం చూపిస్తోందని, ఎక్కడ చూసినా ఎండిన పంటలు, మండుతున్న రైతుల గుండెలు కరవు తీవ్రతకు అద్దం పడుతున్నాయని రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రర రావు, చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అంబటి సొంబాబాబు వివరించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 30 లక్షల ఎకరాల్లో సాగు తగ్గితే 103 మండలాల్లో కరవు ఉందని ప్రకటించడం దారుణమైన విషయం అని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత వైఎస్సార్ కడప జిల్లాలో కూడా కరవు కనిపించకపోతే ఎలా అని ప్రశ్నించారు. వారిని ఆదుకోవడం మాట అటుంచి వేళాపాళ లేని కరెంటు కోతతో మరింత ఉసురు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒక్క రైతు అయినా సంతోషంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా కరువు మండలాలలో పల్నాడు జిల్లాలోని కరువు మండలాలు ఈ ముఖ్యమంత్రికి కనపడలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పల్నాడు జిల్లాలోని కరువు మండలాలను ప్రకటించాల్సిందిగా డిమాండ్ చేశారు.

విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని లింగారావుపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్ పోటీలలో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడంతో ఆయా విద్యార్థులను, పాఠశాల వ్యాయామ టీచర్ మేరీశౌరిలను శుక్రవారం పాఠశాలలో అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేవీ రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ అభినందన సభలో గ్రామ పెద్దలు ఆలోకం పెద అబ్బయ్య, నంబూరి శివరామకృష్ణ, తోకల సత్యనారాయణ, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు టి.శైలజ, డి.రామాంజనేయులు, పి.శ్రీనివాసరావు, కె.హేమలత, రమాదేవి తదితరులు పాల్గొని అభినందించారు. లింగమనేని ఉమామహేశ్వరరావు మెమోరియల్ నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలను చిలకలూరిపేట రోటరీ క్లబ్ వారు చిలకలూరిపేటలోని చౌదరయ్య మెమోరియల్ పాఠశాలలో గురువారం నిర్వహించారు.

బస్సు యాత్రకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర-దుర్గి : మాచర్ల నియోజకవర్గం రెంటచింతల నుంచి శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన సామాజిక సాధికార బస్సు యాత్రకు మండలం నుంచి కార్లు, బైకుల్లో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, ఎంపీటీసీలు పసుపులేటి వెంకట్రా మయ్య, సర్పంచ్‌లు గొంది నాసరయ్య, మాజీ సర్పంచ్ తోటకూర నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో సీఎం వైఎస్ జగన్ తలపెట్టిన బస్సు యాత్రకు పార్టీ శ్రేణులను బైక్ ర్యాలీగా తీసుకెళ్ళారు.

బురదమయంగా జగనన్న కాలనీ రోడ్డు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రంలో ఫేజ్-1 కింద నిర్మితమవుతున్న జగనన్న కాలనీలో కట్టుకున్న ఇళ్లల్లోకి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. శుక్రవారం వర్షానికి రోడ్లు బురదమయంగా ఉండడంతో ఇళ్ల నిర్మాణం చేపట్టాలంటే ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి మెటీరియల్ తోలుకోవాలన్న రోడ్లు బాగో లేకపోవడంతో మెటీరియల్ దూరం నుంచి మోసుకొనే పరిస్థితి ఏర్పడిందని లబ్ధిదారులు వాపోతున్నారు.

జగన్ పాలన ఓ సామాజిక విప్లవం

విశాలాంధ్ర-రెంటచింతల : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన 53 నెలల పాలనలో ఓ సామాజిక విప్లవం తెచ్చి రాష్ట్ర రాజకీయ చరిత్రలో నవశకానికి నాంది పలికారని ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రెంటచింతలలో ఆయన సామాజిక సాధికారత బస్సు యాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీకి నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సామాజిక న్యాయం జరగాలంటే సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. గతంలో సామాజిక న్యాయం, రాజ్యాధికారం చెప్పుకునేందుకు మాత్రమేనని, వర్తమానంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి సర్కార్ ఆచరణలో చూపి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు మంత్రివర్గ విస్తరణ, ఎమ్మెల్సీ, కార్పొరేషన్, ట్రస్ట్ చైర్మన్, మార్కెట్ యార్డుల్లో అన్నింటిలోనూ అందరికీ సామాజిక న్యాయం పాటిస్తూ పదవులు అందించారని గుర్తుచేశారు. ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో చేసిన మేలు, పథకాల అమలుతో చేకూరిన లబ్దిని చెప్పుకునేందుకు, సమాజంలో అణగారిన వర్గాలకు లభించిన గౌరవమర్యాదలను వివరించేందుకు వైసీపీ శ్రీకారం చుట్టిందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వంపై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, అవి కళ్ళముందున్న అభివృద్ధిని చూడలేని కబోదులని విమర్శించారు. ఎన్నికలు ఏవైనా వైసీపీదే విజయమని, అందరూ సమిష్టిగా పనిచేస్తే విజయం సాధించడం సులభతరమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కృష్ణదేవరాయలు, ఎంపీపీ చౌడేశ్వరి, పూజల రామయ్య, ముత్తయ్య, భాస్కరరెడ్డి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రకు జనసమీకరణ చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: ఈనెల 7న పట్టణంలో వైసీపీ ఆధ్వర్యంలో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కోరారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పార్టీ కౌన్సిలర్లు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు ముందు నిర్వహించనున్న తొలి సమావేశం కావడంతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా సభ నిర్వహించే విధంగా కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రతో ఎన్నికల శంఖారావం పూరించాలని ఎమ్మెల్యే బొల్లా పిలుపునిచ్చారు. ప్రధానంగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి పదవుల్లోనూ, నామినేటెడ్ పదవుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి పెద్దపీట వేశారన్నారు. వినుకొండ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా ఒక ఎస్టీ మహిళను, ఒక బీసీని నియమించిన ఘనత వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 32 వార్డుల్లో 10మంది మైనారిటీలను కౌన్సిలర్లను చేయడమే కాకుండా మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పదవిని కూడా ఎస్సీ సామాజిక వర్గానికి ఇచ్చిన గొప్పతనం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీదేనన్నారు. జిల్లా పరిషత్‌లో ఉన్న ఒకే ఒక్క క్రిస్టియన్ మైనారిటీ కోఆప్షన్ సభ్యుడిని వినుకొండ ప్రాంతానికి చెందిన వారిని ఎన్నిక చేశామన్నారు. పట్టణంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మరో 104రోజుల్లో నిర్మించి తీరతామని ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి పథకాలను చేపట్టాము కాబట్టే ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లగలమన్నారు. ఒక్కటంటే ఒక్కటి మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు చేసి అభివృద్ధి పనిని చూపించాలని కోరారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఒక్కటే అతని వ్యాపారమని, ఇతర వ్యాపారాలు ఉంటే చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పుడు కేసులపై న్యాయపోరాటం చేస్తాం

విశాలాంధ్ర-నరసరావుపేట: నియోజకవర్గంలోని పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారంటూ పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీకి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను బెదిరిస్తూ అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, వారి పై చర్యలు తీసుకోకుంటే ప్రైవేటు కేసులు వేసి న్యాయపోరాటం చేస్తామన్నారు. వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి కనుసన్నల్లో రొంపిచర్ల మండల ఎస్ఐ, రూరల్ సిఐ, ఎస్.ఐ, పట్టణంలోని సీఐలు, ఎస్ఐలు పని చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీలో తిరిగినా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నా కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో శాంతియుత వాతావరణాన్ని అధికార పార్టీ నేతలతో కలిసి పోలీసులు దెబ్బతీయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ఎస్పీ దృష్టి సారించి చర్యలు తీసుకోకుంటే న్యాయ పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ కలెక్టర్, ఎస్పీకి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిమి రామిరెడ్డి, కొల్లి వెంకటేశ్వర్లు, కొల్లి బ్రహ్మయ్య, చింతిరాల బాలు, చల్లగుండ్ల హరికృష్ణ, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

అనుమతులు లేని వైఎస్సార్ విగ్రహ ఏర్పాటుపై జడ్పీటీసీ స్పందించాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : రొంపిచర్లలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా చెరువుకట్ట సెంటర్ రోడ్డు కూడలిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఏర్పాటుపై రొంపిచర్ల జడ్పీటీసీ సభ్యులు పిల్లి ఓబుల్ రెడ్డి ఏమి సమాధానం చెబుతారో చెప్పాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. మండలం పరిధిలోని నల్లగార్లపాడు గ్రామ అంబేద్కర్ నగర్‌లోని డీబీహెచ్‌పీఎస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామంలోని అంబేద్కర్ నగర్ ఎదుట రోడ్డు ప్రక్కన ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేని ప్రదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ అనుమతితో ఎవరివద్ద నుంచి ఒక్క రూపాయి చందాలు ఆశించకుండా స్థానిక నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు చేపడితే రొంపిచర్ల జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఆపాలని అప్పట్లో అధికారులకు హుకుం జారీచేశారని గుర్తుచేశారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని ఆపేందుకు యత్నించిన పిల్లి ఓబుల్ రెడ్డి రొంపిచర్లలో రోడ్డుకు మధ్యలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం గురించి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిం చారు. మండలంలోని గ్రామాలలో ఎన్ని విగ్రహాలు ప్రభుత్వ అనుమతి తో నిర్మించారో ఓబుల్ రెడ్డి బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

నాసా కిట్లు అందజేసిన ఏజీఎం అంజయ్య

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బ్రిపాలెం రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల నందు అమెరికాలో నిర్వహించే స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులకు శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం నూతలపాటి అంజయ్య నాసా కిట్లు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులకు ఎంపికైన 29 మంది విద్యార్థులను ఆర్ఐ అప్పాజీ, అంజయ్యలు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన తమ విద్యా బృందం సహకారంతో విద్యార్థులు ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ప్రిన్సిపల్ లక్ష్మీపతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రాజెక్టులకు ఎంపికవుతున్నారని, ఈ సంవత్సరం కూడా మూడు ప్రాజెక్టులకు ఎంపిక కావడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో-ఆర్డినేటర్ గోపీ, డీన్ ప్రవీణ్, నాసా ఇన్‌ఛార్జ్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, TIRUMALARAJU VEERA BHOGA VASANTHA RAJU (NEW NAME) Previously called as TIRUMALARAJU VASANTA RAJU (OLD NAME) Son of TIRUMALA RAJU SESHAM RAJU resident of F.No. A2, SIVA SAI GROUP HOUSE, SATTENAPALLI, PALNADU, GUNTUR DISTRICT AP have changed my name to TIRUMALARAJU VEERA BHOGA VASANTHA RAJU (New Name). Henceforth I will be known as TIRUMALARAJU VEERA BHOHA VASANTHA RAJU for all purposes.

ప్రకటన

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: పిడుగురాళ్ళ
E.P. 23 / 2023 in O.S. No. 210 / 2019
బిట్వీన్ :
వంగా సతీష్ రెడ్డి ...డి.హెచ్.ఆర్/వాది
మరియు
కొనకండ్ల మల్లేశ్వరరావు ... జె.డి.ఆర్/ప్రతివాది
టు:
కొనకండ్ల మల్లేశ్వరరావు, తండ్రి. వెంకటేశ్వర్లు ... బంగారు కొండ, అడ్రసు:పిడుగురాళ్ళ టౌను & (మం), పల్నాడు జిల్లా-522413.
పై నెంబరు అమలు పిటీషన్‌లో డి.హెచ్.ఆర్. ప్రామిసరీనోటు డిక్రీ అమలు నిమిత్తం మీపై దాఖలు చేయగా సదరు దావాలో పై కోర్టువారు మీకు పలుమార్లు నోటీసులు పంపించినను, మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొని యుండలేదు కావున పైన తెలిపిన దావాలో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది.06.11.2023 న తేదిన వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥10:30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావాను మీ పరోక్షముగా తీర్మానించ బడును.
(కోర్టువారి అనుమతితో)

కె. ఏడుకొండలు,
డి. హెచ్.ఆర్ తరపు అడ్వకేటు, పిడుగురాళ్ళ, పల్నాడుజిల్లా.

సమాజ హితానికే సమాచార హక్కు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సమాజ హితానికి సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగకరమైనదని తహశీల్దార్ జీవిగుంట ప్రభాకర రావు అన్నారు. ఆర్‌టీఐ రక్షక్ చీరాల నియోజకవర్గ ఇంఛార్జిగా నియమితులైన తులసి చంద్రశేఖర్ తహశీల్దార్‌ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా ప్రజాహితానికి సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి ప్రజలకు మేలు జరిగేలా వ్యవహరించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం అవసరమైన సహకారం, తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో కలసి గెలుద్దాం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఎజెండాతో సమన్వ యంతో కలసి పనిచేసి చీరాల నియోజకవర్గంలో గెలుద్దామని తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో తనను కలిసిన జనసేన నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగుదామన్నారు. విజయమే లక్ష్యంగా పనిచేద్దామని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగ అధ్యక్షులు కర్ణ కిరణ్ తేజ, బూడిద వరం, పసుపులేటి సాయికుమార్, వాయిల సుబ్రహ్మణ్యం, కటారి కృష్ణ, భార్గవ్, గంటా సూర్య తేజ, కారంపూడి పద్మిని, వంగవల్లి భాగ్యలక్ష్మి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

సీఐ శేషగిరిరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - చీరాల : ప్రజలకు అందు బాటులో ఉంటూ శాంతి, భద్రతలు కాపా డుతానని, పట్టణంలోని ట్రాఫిక్ సమస్య లను పరిష్కరిస్తానని చీరాల ఒకటవ పట్టణ పోలీసు ఇన్స్పెక్టర్ శేషగిరిరావు అన్నారు. శుక్రవారం చీరాల ఒకటవ పట్టణ సీఐగా తాడేపల్లి నుండి బదిలీపై వచ్చిన శేషగిరిరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఇవ్‌టీజింగ్, బహిరంగ ప్రదేశా లలో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువత జీవితాలతో ఆడుకుంటున్న గంజాయి,క్రయ,విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు పోలీసు శాఖతో పాటు పట్టణ ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఆయనకు సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

క్రిస్టియన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా వెంకట్రావ్

విశాలాంధ్ర - మార్టూరు : క్రిస్టి యన్ సెల్ పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా మార్టూరుకు చెందిన తుమ్మల వెంకట్రావ్ నియమితుల య్యారు. తెదేపా బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియామ కపు ఉత్తర్వులు జారీచేశారు. మార్టూరులో పార్టీ అభివృద్ధికి వెంకట్రా వ్ కీలకంగా పనిచేశారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా,గతంలో పార్టీ మండల కార్యదర్శిగా పనిచేశారు. ఆయనకు పార్టీ నాయకులు శుభా కాంక్షలు చేశారు. ఎమ్మెల్యే ఏలూరికి వెంకట్రావ్ కృతజ్ఞతలు తెలిపారు.

కబడ్డీ పోటీలకు ఎస్ఎంఎల్‌జె విద్యార్థి

విశాలాంధ్ర - చీరాల : స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూని యర్ కళాశాల విద్యా ర్థులు చదువుతోపాటు క్రీడలలోనూ తమ ప్రతిభను చూపుతున్నారు. నవంబర్ నెల 2వ తేదీ గురువారం ఒంగోలు ఏబీయం కకాశాల క్రీడా మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ ఎంపికలో ఎస్.ఎం.ఎల్.జే కళాశాలకు చెందిన ఆర్జెల్లి రాజు అనే విద్యార్థి అండర్ 19 విభాగంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ తమ కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎందరో క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ క్రీడలలో గుర్తింపు పొందినట్లు తెలిపారు. రానున్న రోజులలో రాజు చీరాల ప్రాంతం పేరును జాతీయ అంతర్జాతీయ వేదికలపై మార్మోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే

విశాలాంధ్ర - మార్టూరు : శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన పాఠ శాలల్లో స్కూల్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేను స్థానిక రాయల్ ప్రైమరీ, రాయల్ హైస్కూల్ నందు 3,6,9 తరగతుల వారికి నిర్వహించారు. ఈ పరీక్ష నిర్వహణ క్రమాన్ని పరిశీలించుటకు ఈ పరీక్షా కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారి 2 కె.ప్రేమలత సందర్శించారు. ఈ పరీక్షా నిర్వహణకు స్థానిక వీరగంధం డిగ్రీ కాలేజీ స్టూడెంట్స్ సానియా,సింధు, కావ్యలు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్‌గా వ్యవహరించారు. సంస్థ కరస్పాండంట్ పి. రవీంద్ర బాబు, ఇంచార్జి కె.మధుబాబు, ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు.

లక్కీడ్రా విజేతకు బహుమతి అందజేత

విశాలాంధ్ర - చీరాల : దసరా సందర్భంగా ఎల్జీ కంపెనీ నిర్వ హించిన ఇండియాక సెలబ్రేషన్స్ లక్కీడ్రాలో గెలుపొందిన తోటవారి పాలెంకు చెందిన చేపూరి దేవికి ఐదు లక్షల విలువైన ఐదు వస్తువులు అందజేసామని ఎల్జి బ్రాంచ్ మేనేజర్ కిషోర్ కుమార్ అన్నారు. పేరాల మార్కెట్ ఎదురు ఉన్న ఎల్జీ బెస్ట్ షాపి ఆదిత్య కార్పొరేషన్‌లో ఎల్జీ ఎల్ఈడి కొనుగోలు చేసిన తోటవారిపాలెంకి చెందిన చేపూరి దేవికి లక్కీ డ్రా గెలుపొందగా కంపెనీ స్టాఫ్ షోరూమ్ అధినేత టి.చంద్రమౌళి లక్కీ డ్రాలో గెలుపొందిన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాలకు సాగు నీరు అందించాలి: సింగరకొండ

విశాలాంధ్ర - నిజాంపట్నం : తీర ప్రాంతంలో వరి పంట పొలాలకు సాగునీరు అందించాలని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజాంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణా డెల్టా తీర ప్రాంత కాల్వల చివరి భూములకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో ఎండుతున్న పంటలు కాపాడుకోవడానికి అన్నదాతలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వలపై ఇంజిన్లు ఏర్పాటు చేసుకుని పంటను కాపాడుకుందామన్నా కనుచూపు మేరలో ఎక్కడా చుక్క నీరు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నీరు లేని కారణంగా రైతులు ఎరువు వేద్దామన్నా, మందులు పిచికారీ చేద్దామన్నా ఆ పరిస్థితి లేదన్నారు. చిగురు తొడిగే దశలో నీరు లేకపోవడంతో తప్పతాలు కంకులు వస్తున్నాయని రైతులు కలవర పడుతున్నారన్నారు. ఇప్పటి వరకు ఎకరాకు సుమారు రూ.20 వేలకు పైగా రైతులు పెట్టుబడి పెట్టి పంట సాగు చేశారని, ఆరుగాలం శ్రమంచి పెంచిన పైర్లు కళ్ల ముందే ఎండుతుంటే ఏం చేయ లేని స్థితిలో రైతులు కొట్టు మిట్టాడుతున్నారని ఇంత వరకు పడిన కష్టం,పెట్టిన పెట్టుబడులు బూడిదలో పోసిన పన్నీరేనంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ విషయంలో అధికారులు వెంటనే స్పందించి పంటలు ఎండకుండా రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మోపిదేవి నారాయణ, నాగిడి విజయ లక్ష్మి, తిరుమల శెట్టి వెంకటరమణ, మోపిదేవి నాంచారమ్మ, నాగిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆర్థిక సమన్యాయం కోసం ఐక్యతా విజయపదం యాత్ర

విశాలాంధ్ర - రేపల్లె : సమాజంలో అట్టడుగునున్న పేద, బడుగు, బలహీన వర్గాలను చైతన్యపరిచి వారి సమస్యలను తెలుసుకునేందుకే ఐక్యతా విజయ పదం యాత్రను చేపట్టినట్టు విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయకుమార్ అన్నారు. తడ నుండి ప్రారంభమైన ఐక్యత విజయపదం యాత్ర శుక్రవారం 74వ రోజు పట్టణానికి చేరుకుంది.ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో పేదరికం బహు రూపాల్లో ఉందన్నారు. దేశంలో చదువుకున్న యువత అనేకమంది నిరుద్యోగులుగా ఉన్నారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో రైతులకు సాగునీరు అందని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి అవసరమైన పారిశ్రామికీకరణ మన రాష్ట్రంలో జరగలేదన్నారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాలు అభివృద్ధి చెందాయిగాని పరిశ్రమలు అభివృద్ధి చెందకపోవడం చేత గ్రామీణ ప్రాంత మహిళలు కూలి పనులకు వెళ్ళటం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి గ్రామంలో ఈ యాత్రలు చేపట్టినట్లు వివరించారు. పారిశ్రామిక రంగం, ఉత్పత్తి రంగం, సేవా రంగాలు వెనుకబడి ఉన్నాయన్నారు. ఎప్పుడైతే పారిశ్రామిక సంఘం ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందుతాయో అప్పుడు నిరుద్యోగులను ఉద్యోగులుగా నడిపించవచ్చున్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కనీసం మౌలిక వసతులు కూడా నోచుకోని పరిస్థితులు ఉండటం బాధాకరమన్నారు. రాజ్యాంగం ద్వారా రాజకీయ సమానత్వాన్ని ఓటు హక్కు రూపంలో సాధించుకున్నాము కానీ సామాజిక ఆర్థిక

పేదరికం నుంచి విముక్తే లక్ష్యంగా అడుగులు: విజయకుమార్

రంగాలలో తీవ్ర అసమానతలు ఉన్నాయన్నారు. ధనికులు పేదల మధ్య అవాంతరాలు పెరిగిపోయాయని చెప్పారు. ఎస్సీ ఎస్టీల మీద అత్యాచార్యులు, దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో మైనార్టీలపై జరుగుతున్న దాడులు మన దేశ సంస్కృతిలో భాగం అవ్వడం సిగ్గుచేటు అన్నారు. అందరూ ఏకమై కుల,మత ప్రాంతాలకతీతంగా మానవ సేవ చేసేందుకు వివిధ జిల్లాలలో ఐక్యత విజయ పదం యాత్రను విజయవంతం చేయాలని సూచించారు. లక్షలాదిమంది నిరక్షరాస్యుల్లో అక్షర జ్యోతిని వెలిగించడం, వేలాదిమంది విద్యావంతు లైన నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పేద బడుగు బలహీన వర్గాల్లో ఐక్యతను తీసుకురావడానికి ఐక్యతా విజయ పదం యాత్రను చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి విజయ పదం యాత్రలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. రానున్న కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ ఏకమై తమ సమస్యల పరిష్కారం కోసం సామాజిక, ఆర్థిక పరిపుష్టి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఓటుతో అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం

విశాలాంధ్ర - బాపట్ల : ఓటుతో అరాచక పాలనకు స్వస్తి పలుకు దామని నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా నియోజకవర్గ తెదేపా ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట,నా బాట భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రువారం పట్టణంలోని రామకృష్ణాపురం 2వ వార్డు ప్రభుత్వ పాఠశాల నుండి వద్ద నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి,తన గురుంచి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు.పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మెనిఫెస్టో కరపత్రాలు అందించి పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాగ్రహంలో వైసిపీ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని ఈ అరాచక పాలనకు ఓటుతో బుద్ధి చెప్పేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు, డ్వాక్రా రుణాలు అమలు చేశారు. రేపు తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా శక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు.పార్టీ అధికారంలోకి రాగానే బాపట్ల పట్టణాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత తనదని నరేంద్ర వర్మ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొలపల శ్రీనివాసరావు,ఇనగంటి గాంధీ ఫరీద్ మస్తాన్,మానం శ్రీనివాసరావు సందు సాంబశివరావు,విన్నకోట వీరయ్య నాయుడు,బొడ్డుగోవిందు,వడ్లమూడి వెంకటేశ్వర్లు,షాకా,సోమాల ప్రసాద్,శేషు,షేక్ షరీఫ్,పరిశా రమేష్ గౌడ్,మద్దాల మునయ్య, పల్లం జీవన్,నాగూల్ షరీఫ్,నవనీతం, రమాదేవి,పల్లం సరోజిని,ఝాన్సీరాణి, చెన్నుపాటి హైమావతి, మరియమ్మ,పద్మావతి,మహాలక్ష్మి,షేక్ మస్తాన్ బీ,శ్రీదేవి,సాయి లక్ష్మి,షేక్ మెహబునిసా,నాగుర్ బీ ,రాణి, నాగుర్ బీ, నాగలక్ష్మి,ఏసుమణి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అంతం..అభివృద్ధికి అంకితం: సూపరింటెండెంట్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగులు విధులను నిర్వర్తించాలని గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఏకుల పిలుపునిచ్చారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జీజీహెచ్‌లోని శుశ్రుత హాలులో శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో పారదర్శకత పెంపొందించేందుకు 1400 నెంబర్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అవినీతిపై బాధితులు ధైర్యంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. అవినీతికి నో చెప్పండి..దేశాభివృద్ధికి అంకితం కావాలనే నినాదంతో ప్రభుత్వ ఉద్యోగులతో విజిలెన్స్ సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీఈఈకెవి విజయ కుమార్, సీఐ శ్రీహరిరావు, ఎస్సై రామ చంద్రరావు, ఏఈ శ్రీమన్నారాయణ, ఏఓ రమణ కుమార్, ఎఫ్ఆర్ఓ సైదులు, ఏజీ ప్రసాద్, ఆసుపత్రి ఏడి నాగేశ్వరావు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు పీకేఆర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - కర్లపాలెం : అండర్ 19 అథ్లెటిక్స్ 200 మీటర్ల పరుగు పందెంలో పీకేఆర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల పిడి పి. వెంకట తిరుపల రెడ్డి తెలిపారు.ఈనెల 1వ తేదీన పిట్టలవానిపాలెం మండలం కాజీపాలెం బి.ఎస్.ఆర్ కళాశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ 19 పాల్గొని 200 మీటర్ల పరుగు పందెంలో కుంచాల పృథ్వీ రెడ్డి మొదటి స్థానం, ఆట్ల బాలసుబ్రమణ్యం రెడ్డి రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ మంతెన సత్యనారాయణ రాజు,వైస్ ప్రెసిడెంట్ పెనుమత్స విజయసారధిరాజు ,సెక్రటరీ కరస్పాండెంట్ మంతెన వెంకట శివరామరాజు,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.జి నాయుడు రెడ్డి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక వైఆర్ ఉన్నత పాఠశాలలో ఈనెల 5న ఏలూరి ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం జరుగుతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుక్రవారం తెలిపారు. పరీక్షలు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతాయని, కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా శస్త్రచికిత్సలు అందిస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఏలూరి కోరారు.

నేడు, రేపు స్పెషల్ క్యాంపెయిన్ డే

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేర్లను పరిశీలించుకోవడానికి క్లెయిమ్స్, అబ్జెక్షన్స్ తెలపడానికి నవంబర్ 4, 5 తేదీలలో రెండు రోజులపాటు స్పెషల్ క్యాంపెయిన్ డే ను నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముసాయిదా ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయి. బిఎల్ఓలు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌ల వద్ద జాబితా, యంటీ ఫారాలతో పాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించాలని తెలిపారు. సూపర్ వైజర్లు, ఈఆర్ఓలు, ఏఇఆర్ఓలు బిఎల్ఓలు పోలింగ్ బూత్‌ల వద్ద వుండి విధులు నిర్వహించేటట్లు మానిటర్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా భవన నిర్మాణ కార్మిక కుటుంబం సలగల బ్లేస్సి అవసరాన్ని గుర్తించి స్వయం ఉపాధికి కోసం ఎస్ టు నీడ్ ఫౌండేషెన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేశారు. ఫౌండేషెన్ కార్యనిర్వాహకురాలు రమ్య పావని తోట మాట్లాడుతూ ఆకలి వేసేవారికి భోజనం అందించడం,ఉపాధి కోసం ఎదురు చూసేవారికి నైపుణ్యాన్ని, వనరులను అందించడం ఉపాధి మార్గాలను ఏర్పరచడం సంస్థ యొక్క ముఖ్య ఉదేశ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షకురాలు కుండేటి శివ కుమారి, గుండుబోయిన లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కరువు కోరల్లో రాష్ట్రం..!

- ప్రభుత్వానికి పట్టని అన్నదాతల గోడు
- జిల్లాలో తీవ్ర కరువు ఛాయలు
- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర కరువు ఛాయలు అలుముకున్నాయని,రూ.లక్షలాది రూపాయలు వెచ్చించిన పెట్టుబడులు దక్కని దుస్థితి నెలకొన్నా ప్రభుత్వం అన్నదాతలను ఆదుకునేందుకు కనీస చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న వైసిపి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా 470 మండలాల్లో కరువు ఛాయలు అమ్ముకున్నాయని కానీ వైసీపీ ప్రభుత్వం 103 మండలాలను మాత్రమే ప్రకటించిందని ధ్వజమెత్తారు. వర్షాలు లేక సాగునీరు రాక వేసిన పంటలు కళ్ళ ముందే ఎండిపోతుంటే రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారన్నారు.మాగాణి పైరు బీటలు వారుతోందని వేలాది ఎకరాలలో పంటలు కళ్ళ ఎదుట మాడిపోతున్నాయన్నారు. మిర్చి పంటను కాపాడుకునేందుకు రైతులుఅదనంగా రూ.10 వేలకు పైగా వెచ్చించి ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తు భగీరథ ప్రయత్నం చేస్తున్నారన్నారు.వేసిన పంటలకు నీరు లేక రైతులు, పనులు లేక కూలీలు ఆకలితో వలస బాట పడుతున్నారని ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు.అప్పులు ఊబిలో కూరుకుపోయిన రైతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి సహాయక చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలి కొదిలేసిన జగన్ సర్కారు రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు.అన్నపూర్ణగా బాసిల్లుతున్న కృష్ణా డెల్టా పరిధిలో మాగాణి భూములు బీటలు వారి ఎండిపోతున్న పరిస్థితులు తలెత్తయన్నారు. ఇలాంటి పరిస్థితులు రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేవన్నారు.ఒకవైపు కరువు ఛాయల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోకపోగా పంటలు వేసి సాగులో ఉన్న భూములకు నీరు అందించే పరిస్థితి లేదన్నారు. డ్రాట్ మాన్యువల్ కేంద్రప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం క్రాప్ వెదర్ వాచ్ గ్రూప్‌కు సంబంధించి ప్రతివారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని వర్షాభావ పరిస్థితి సాగునీరు,విద్యుత్.. వేసిన పంటలపై సమీక్ష చేయాలని కానీ జగన సర్కార్ మొత్తం వ్యవసాయ రంగాన్నే గాలికి వదిలేసిందన్నారు.సాగునీటి సరఫరా విషయంలో ఈ ప్రభుత్వానికి ఎలాంటి అవగాహన లేదన్నారు.ప్రభుత్వం ప్రణాళిక లోపం అసమర్థ నిర్ణయాల కారణంగా పంటలన్నీ నిలువునా ఎండిపోతున్నాయన్నారు.పట్టిసీమ ద్వారా సస్యశ్యామలమయ్యె ఈ ప్రాంతాన్ని గాలికి వదిలేసారని మండిపడ్డారు.సరైన ప్రణాళికలతో పట్టిసీమ ద్వారా కొమ్మమూరు ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చున్నారు.ఎస్ఆర్ఎఫ్ కింద కేంద్రం జులైలో రాష్ట్రానికి రైతులకు రూ.500కోట్లు ఇస్తే అందులో ఒక్క రూపాయి వ్యవసాయరంగానికి, తాగు నీటి వసతి కల్పనకు కేటాయించలేదన్నారు.గతంలో తెలుగుదేశం ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులు తలెత్తినప్పుడు రైతుల్ని ఆదుకోవడానికి అనేక చర్యలు చేపట్టిందన్నారు.జిల్లా వ్యాప్తంగా కరువు విలయ తాండవం చేస్తుందన్నారు. ప్రస్తుతం అమాత్యులకు కారు దిగి పంటలను చూసే సమయం గానీ,రైతులతో మాట్లాడే తీరికగాని లేదన్నారు.తక్షణమే ప్రభుత్వం జిల్లాలోని పర్చూరు అద్దంకి,చీరాల నియోజకవర్గాలలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నయన్నారు.దీనికి తోడు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఉన్న పంటలకు నీరు అందించే పరిస్థితి లేకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎకరాకు 30వేల పరిహారం అందించి నూరు శాతం రాయితీ పై రబీ సాగుకు ఎరువులు, విత్తనాలు అందించి అన్నదాతలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు. శుక్రవారం జిల్లాలోని అద్దంకి నియోజకవర్గం జె.పంగులూరు మండల కేంద్రం టీటీడీ కళ్యాణ మండపంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాలు నిర్వహించడానికి చర్యలు తీసుకున్నామన్నారు.జె.పంగులూరు మండలంలో రెవెన్యూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు వచ్చాయన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. జె.పంగులూరు మండలంలో ఇంటి నివేశ స్థల పట్టాల కోసం ప్రజల నుండి అర్జీలు వచ్చాయన్నారు. మండలంలో భూములు సేకరించి త్వరలో ప్రజలకు ఇంటి పట్టారు మంజూరు చేస్తామని చెప్పారు. భూముల రీ సర్వేకు సంబంధించిన సమస్యలు ఉంటే అప్పీల్ చేసుకోవచ్చున్నారు.మండలంలో గృహ నిర్మాణాల పురోగతిని గృహ నిర్మాణ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.గృహ నిర్మాణ శాఖ అధికారుల పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాచిన కృష్ణ చైతన్య, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, బాచిన చెంచు ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్‌రావు,గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, పౌరసరఫరాల శాఖ డి.ఎస్.ఓ విలియమ్స్, డి.ఎం శ్రీలక్ష్మి,ఎంపీడీఓ రామాంజనేయులు,తహశీల్దార్ ఐ.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందించిన తానా ఫౌండేషన్

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు రోటరీ, అమెరికాలోని తానా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవన్‌లో శుక్రవారం గుంటూరు జిల్లా పెదనందిపాడు రోటరీ క్లబ్‌కు తానా కోశాధికారి కొల్లా అశోక్‌బాబు ఆర్థిక సహకారంతో ఆరు కుట్టుమిషన్లును అందించారు. భవిష్యత్‌లో తానా ఫౌండేషన్ ద్వారా చేయూత అందిస్తామని, రోటరీ సేవలు అభినందనీయమని అశోక్‌బాబు కొల్లా తెలిపారు. పెదనందిపాడు రోటరీ క్లబ్ అధ్యక్షులు కోదండరామిరెడ్డి, కార్యదర్శి రమణ, పూర్వ అధ్యక్షులు పోపూరి లక్ష్మీనారాయణ తానా వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పర్చూరు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు కోటా శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోటా హరిప్రసాద్, పోలిశెట్టి చంద్రం, కోదూరి సుబ్రహ్మణ్యాచారి, కోమటి ఆంజనేయులు, సుబ్బారెడ్డి, సత్యం, పాబోలు వెంకన్న, దండా శ్రీనివాసరావు, రావి సత్యనారాయణ ఉన్నారు.

బడ్జెట్ అంచనాలు పంపండి: క్రిస్టీనా

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట దానికి గాను బడ్జెట్‌లో కేటాయింపులు జరగాల్సి ఉందని, కావున బడ్జెట్ అంచనాలను వెంటనే జిల్లా పరిషత్‌కు పంపితే అంచనాలను స్టాండింగ్ కమిటీలో, జడ్పీ జనరల్ బాడీలో ఆమోదించి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని జడ్పీ ఛైర్‌పర్సన్ హెని క్రిస్టీనా అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా పరిషత్ సవరణ బడ్జెట్ 2023-24, అంచనా బడ్జెట్ 2024-25 సంవత్సరాలకు సంబంధించి చైర్‌పర్సన్ హెని క్రిస్టీనా అధ్యక్షతన పూర్వపు గుంటూరు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్ డిపార్ట్‌మెంట్‌ల ఈఈలతో పీఆర్ఐ డివిజన్, ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్ డివిజన్‌కు సంబంధించిన డివిజనల్ అకౌంట్స్ అధికారులతో శుక్రవారం సమావేశం జరిగింది. 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌పై మంజూరు కాబడి పూర్తి అయిన పనుల బిల్లుల చెల్లింపుపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ గణాంకాధికారి జి.శ్రీనివాసరావు, పరిపాలన అధికారులు ఎల్ఎస్‌టీ నాగరాజు, వి.రాజా రత్నబాబు, కె.హేమంత్ పాల్గొన్నారు.

కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక యనమదలలో గల గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ సెక్రటరీ డైరెక్టర్ కళాశాల ప్రిన్సిపల్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఫ్రెషర్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అనేక వర్క్‌షాపులలో కూడా పాల్గొని మంచి నైపుణ్యాలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను కోరారు. సెక్రటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకుండా మంచి భావంతో కలిసిమెలిసి విద్యార్థులు అందరూ తమ లక్ష్యసాధనలను పట్టుదలతో సాధించాలని మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఆయన అన్నారు. డైరెక్టర్ గోగినేని సాంబశివరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యతోపాటు క్రీడలు ఇతర కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు సరైన ప్రణాళికతో ప్రిపరేషన్ అవ్వాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.రామకోటయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచి అవకాశాలను అందుకోవాలంటే సాంకేతిక విద్యతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ ఇంటర్నెటిషిప్ ప్రోగ్రామ్స్ కమ్యూనికేషన్ సిల్స్‌లో మంచి నైపుణ్యాలను చాటుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.

అంగన్వాడీలను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఆందోళన కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ మద్దతు తెలపాలని కోరిన అంగన్వాడీ కార్యకర్తలు చిత్తూరు జిల్లా కుప్పంలో రాజీవ్ నగర్ అంగన్వాడీ వర్కర్ ప్రమీలా, గుడిపల్లి మండలం శెట్టిపల్లిలో అంగన్వాడీ కార్యకర్త కవితలను విధుల ఉంచి తొలగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తొలగించినవారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని జిల్లా టీడీపీ అంగన్వాడీ డ్వాక్రా సాధికార అధ్యక్షురాలు షేక్ జానీ బేగం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. జానీ బేగం మాట్లాడుతూ అలాగే గుడిపల్లి మండలానికి చెందిన మొత్తం 65 మంది అంగన్వాడీలకు వారం రోజులు వేతనంలో కోత విధించారు. వాళ్ళ సమస్యలపై పోరాడే, ప్రశ్నించే హక్కు లేదా.. అని ప్రశ్నించారు. ఇదేనా మీరు చేస్తున్న సామాజిక న్యాయ చైతన్య యాత్రా.. అని ప్రశ్నించారు. అంగన్వాడీలందరు ఏకమై రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని విధుల్లోంచి తొలగిస్తారని హెచ్చరించారు కార్యక్రమంలో లామ్ నవమి, వేంపాటి విజయలక్ష్మి, తిరువళ్లూరి పద్మావతి, చెంబేటి మణికుమారి, రామినేని శశి తదితరులు పాల్గొన్నారు.